# తెలుగోళ్ల ఒరిగేదేమిటి?



మహోన్నత తెలుగు రాజ్యాల చిహ్నాలు

## బెలిదె వీరశంకరు

వెల : పది రూపాయలు

10

# తెలుగు వల్ల ఒరిగేదేమిటి?

ఈ రోజు ఆంధ్రప్రదేశంలోని మన తెలుగువారు తెలుగు చదువులపట్ల చిన్నచూపు చూసి, తెలుగువల్ల ఏమిలాభం? తెలుగు చదివితే ఉద్యోగాలు రావు. అదే ఇంగ్లీషు చదివితే మంచి మంచి ఉద్యోగాలు చేసి అమెరికా వెళ్ళిపోయి హాయిగా జీవించవచ్చును. కదా! అని తలపోస్తున్నారు.

సూక్ష్మంగా ఆలోచిస్తే ఎవరికైనా పై భావన నిజమనిపిస్తుంది. ఎందుకంటే, మన రాష్ట్ర ప్రభుత్వం తెలుగును అధికార భాషగా ప్రకటించి 40 సంవత్సరాలైనా, ఇంతవరకు ఏ రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయంలోనూ అధికార కార్యకలాపాలు తెలుగులో నిర్వహించుట లేదు. ఈ 40 సంవత్సరాల కాలంలో తెలుగు అభిమాన నాయకులైన మాన్య ముఖ్యమంత్రులైన శ్రీ జలగం వెంగళరావు మరియు శ్రీ ఎన్.టి.రామారావుగార్ల హయాంలో తెలుగు భాషను ప్రభుత్వ కార్యకలాపాలలో అమలుజరిపి ప్రభుత్వాలను ప్రజల చేరువులోకి తీసుకుపోవడానికి ప్రయత్నించారు. దురదృష్టవశాత్తు శ్రీ వెంగళరావుగారి తదుపరిగాని, శ్రీ యన్.టి.రామారావుగారి తదుపరిగాని తెలుగు భాషా స్థితిగతులను ఏ ముఖ్యమంత్రి పట్టించుకోలేదు. ఇది చాలా శోచనీయం. అంతేకాక మిగతా ముఖ్యమంత్రుల కాలంలో ఎంతసేపు పదవీ రాజకీయాలపై దృష్టితో తమ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రజలను చైతన్యరహితంగా అజ్ఞానంలో ఉంచి ప్రజలలో ఇంగ్లీషు భాషపట్ల మోజును పెంచి, ఇంగ్లీషు లేకపోతే అభివృద్ధి లేదనే భావన కలుగజేసి ప్రజలను తప్పుదారి పట్టించారు. ప్రజలు మాతృభాషలో చదివి విజ్ఞానాన్ని తొందరగా సంపాదించి ప్రభుత్వ యంత్రాంగంలోని అవినీతిని, తమ



చైతన్యం ద్వారా అదుపుచేసి, వ్యవసాయంలో అధిక ఉత్పత్తి సాధించి తద్వార గ్రామీణ పరిశ్రమలు అభివృద్ధి చేసుకుని బడుగు, బలహీన, సామాన్య బీద కుటుంబాలు అభివృద్ధి సాధించకుండా, తద్వార రాష్ట్ర సమగ్రాభివృద్ధి మరియు దేశాభివృద్ధికి ఉపయోగపడకుండా కొంతమంది ప్రభుత్వ పెద్దలు, వాళ్ళ కుటుంబాలు, బంధువులు మాత్రమే అభివృద్ధి చెందేవిధంగా ఈ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసారని, ఈ రాష్ట్రంలోని ఈనాటి గ్రామీణ ప్రాంతాలను చూస్తే అర్థమవుతూనే ఉంది. అయితే తెలుగు చదువులు ఇంత అధోగతిలో ఉండడానికి ఒక రాజకీయ నాయకత్వాన్ని మాత్రమే నిందించి ప్రయోజనం లేదు. మన తెలుగు జనసామాన్యపు ఆలోచనలు కూడా అలాగనే ఉన్నవి. ఎందుకంటే మన పూర్వీకుల కాలంనుడి, మనవాళ్లు తమ పిల్లలను ఆ భాష నేర్చుకో, ఈ భాష నేర్చుకో అని చెప్పడం తమ పిల్లలు పరభాషలో మాట్లాడితే అదే గొప్ప అనుకుని మురిసిపోవడం జరిగింది. అదే మన తెలుగు భాష గొప్పదని కాని, మన అభివృద్ధి పనులకు మాతృభాష ద్వారానే బాగా చేసుకోవచ్చని గాని చెప్పలేదు.

ప్రపంచంలో సంఖ్యాపరంగా అధిక సంఖ్యాకులు మాట్లాడే భాషల్లో 6వ స్థానం ఆక్రమించేదైనా, మన తెలుగువారు కాలక్రమేణ పరభాషా వ్యామోహాన్ని పెంచుకుని, కాకతీయులు, చాళుక్యులు, కృష్ణదేవరాయలు కాలంలోగల తెలుగు వైభవాన్ని మఱచిపోయి, ప్రస్తుతం ఇంగ్లీషు భాషా వ్యామోహపీడితులయ్యారు.

పై పేరాల్లో మన మాతృభాషయైన తెలుగు ఏవిధంగా నిర్వీర్యమైందో చర్చించుకున్నాము. మరిప్పుడు వివిధ జన జీవనరంగాల్లో ఇంగ్లీషు లేదా తెలుగు ఉపయోగించడంవల్ల ఒనగూడే ప్రయోజనాల గురించి చర్చించుకుందాం.



# I. విద్యారంగం:

మన రాష్ట్రంలో విద్యా విధానమెలా వున్నదో కొంచెం పరిశీలిద్దాం.

చరిత్రపరంగా చూస్తే, మన తెలుగువారు మొదటి నుండి మాతృభాషపట్ల పెద్దగా పోరాటాలు చేసిన దాఖలాలు లేవు. ఐతే మన వాళ్లు మాతృభాషను ఎప్పుడూ అభిమానించేవారే. మరి తెలుగువారు తమ భాషను గురించి పెద్దగా పట్టించుకోకున్నా చాలుక్యులు, కాకతీయులు మరియు శ్రీకృష్ణదేవరాయల కాలంలో రాజాదరణతో తెలుగు బాగా అభివృద్ధి చెందింది. ఎన్నో గొప్ప గొప్ప గ్రంథాలు వెలువడ్డాయి. అంతేకాక ఈ రాజులకాలంలో దక్షిణ భారతదేశంలో చాలా భాగం వారి పరిపాలనలో వుండి తెలుగువారికి గౌరవం తెలుగుకు ఆదరణ దక్కింది. తరువాత ముస్లింరాజులు, బ్రిటిషు వారల పరిపాలనలో తెలుగు వైభవం క్షీణించింది. అయినా బ్రిటిషు పాలనలో వున్న తెలుగు ప్రాంతంలో తెలుగు సాహిత్యం, రచనలు పెంపొందడమే కాక, పరిపాలనలో కూడా ఆయా ప్రాంతాలలో తెలుగు ప్రాబల్యం బాగానే ఉన్నది.

అందువల్లనే సర్కారు, రాయలసీమ ప్రాంతాలు అభివృద్ధి పథంలో వున్నవి. దురదృష్టవశాత్తు నిజాం రాజుల కాలంలో అనగా క్రీ.శ. 1724 నుండి 1948 వరకు తెలంగాణ ప్రాంతంలో తెలుగు ప్రభుత్వ వ్యవహారాల్లో ముఖ్యంగా హైదరాబాదులోనైతే బజారు వ్యవహారాల్లో కూడా తెలుగు మాట్లాడినిచ్చేవారు కాదు. తెలంగాణ ప్రాంతంలో ఉర్దూకు తప్ప ఇంకో భాషకు ప్రాధాన్యత లేదు. ఏదోవిధంగా ప్రజలకు విద్యా గంధం లేకపోవడంవల్ల తెలుగు బతికి బట్టకట్టింది. కాని అభివృద్ధి చెందలేదు.



ఇకపోతే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తదుపరి తెలుగు ప్రాంతమంతా తెలుగు చదువులు బాగా వికసించాయి. మాన్యశ్రీ మాజీ ప్రధాన మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మరియు ముఖ్యమంత్రులు శ్రీ జలగం వెంగళరావు, శ్రీ నందమూరి తారక రామారావుగారల హయాంలో కూడా స్నాతకోత్సవ స్థాయి (పోస్ట్ గ్రాడ్యుయేషను) వరకు కూడా తెలుగు భాషలు వికసించాయి. రాష్ట్రం కూడా ఎంతో అభివృద్ధి చెంది తెలుగువారికి కీర్తిప్రతిష్ఠలు వచ్చాయి. ఐతే గత 30 సంవత్సరాల నుండి మేధావులు ఇంజనీరింగు, డాక్టరు విద్యార్థులెందరో ఇంగ్లాండు, అమెరికా లాంటి విదేశాలకు వెళ్లి ఉద్యోగాలు సంపాదించి సుఖవంతమైన జీవనం గడపడం మూలానా, మన తెలుగు తల్లిదండ్రులు పిల్లల మేధావితనానికి విలువ ఇవ్వక అది ఇంగ్లీషు చదువులవల్ల మాత్రమే విదేశాలకు పోతున్నారని ఒక దురభిప్రాయ మేర్పడింది. ఇప్పటికి కూడా విదేశాల్లో వున్న మన మేధావులందరిని పరిశీలిస్తే 80% పైన పదవతరగతి వరకు తెలుగు మీడియం చదివినవారే. కాని ఈ నిజాన్ని ఏమాత్రం పట్టించుకోక కూలీవాడి నుండి ధనవంతుని వరకు ప్రతి ఒక్కరు వేలంవెర్రిగా ఏర్పడుతున్న స్థాయిలేని (స్టాండర్డు) లేని ఇంగ్లీషు మీడియం స్కూళ్లకు పంపించి, సులభంగా అందే విద్యను ఆడంబరంగా వేలు, లక్షల రూపాయలు ఖర్చుచేసి చదివిస్తున్నారు. అయినా ఎంతోమంది పిల్లలు ఇంగ్లీషు చదువులు అబ్బక మధ్యలో చదువులు మానేస్తున్నారు. ఇవన్నీ ఎవరూ ఆలోచించడం లేదు. మన తెలుగు అధోగతిపాలైనా పట్టించుకోక ఊహాలోకాల్లో జీవిస్తున్నారు. మీరు రష్యా, చైనా, జపాను మొదలకు ఎన్నో దేశాలను పరిశీలించండి. ఏ దేశంలోనైనా పాఠశాల విద్యాబోధన మాతృభాషలోనే అమలు జరుగుతుంది. వేరే భాషలు నేర్చుకోవడం అదీ ఒక భాషగా పై

తరగతుల్లో మాత్రమే. మీరు జాగ్రత్తగా పరిశీలించండి మాతృభాషను విస్మరించిన ఏ దేశము బాగుపడలేదు. మాతృభాషలో చదువు నిరాకరించడమంటే మన మేధాశక్తిని (తెలివిని) కుదవబెట్టి మనకు మనం బానిసలుగా మారడమే.

మీరు జాగ్రత్తగా పరిశీలించండి; ఇంగ్లీషు భాషలో చదవడంవల్ల కొందరు ఉన్నత స్థితిని పొందవచ్చును.కాని ఆ పిల్లలు అత్యధికంగా ధనవంతులు, చదువుకున్న వాళ్ళ కుటుంబాల వారే. అందుకనే మన దేశంలో మన రాష్ట్రం అక్షరాస్యతలో 21వ స్థానంలో ఉంది. మన రాష్ట్రంలో 60 శాతం అక్షరాస్యత, అయితే అందులో పదవతరగతి, ఆపైన చదివినవారు 20 శాతం లోపే. మరి ఇంత తక్కువ అక్షరాస్యతకు కారణం ఇంగ్లీషు చదువులు చదివిన వారికి, స్వంత సుఖాలు తప్ప తమ జాతిపై, మాతృభాషపై అభిమానం లేకపోవడమే. ఇంగ్లీషు చదువులవల్ల చదువులు ఖరీదై సామాన్యులు విద్యావంతులు కాలేకపోవడమే. పరభాష విద్యలో ఇన్ని సమస్యలున్నాయి మరి.

**మరి ఈ సమస్యలను పరిష్కరించుకోవడమెలా?**

రాష్ట్ర ప్రభుత్వం తన ప్రాథమిక బాధ్యతలలో అతి ముఖ్యమైన, మాతృభాషలో విద్యాబోధన కల్పన మరియు నిరక్షరాస్యత నిర్మూలనా విధానాలను సమీక్షించాలి. మన రాజ్యాంగ ఆదేశిక సూత్రాల ప్రకారం ప్రజలకు వారి మాతృభాషలో విద్యా బోధన అనే సౌకర్యాన్ని ప్రభుత్వ పాఠశాలల ద్వారా 2006 సంవత్సరం వరకు తన విధానాలకనుగుణంగానే కల్పించింది. అయితే ఏదో మొక్కుబడి విద్యనందించిందే కాని, నాణ్యమైన తెలుగు విద్యనందించలేదు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో నిర్మించిన పాఠశాల భవనాలన్ని నేడు శిథిలావస్థలో వున్నవి. ఉపాధ్యాయులు తమ స్వంత పనులను



చూసుకుంటూ విద్యాబోధనను నిర్లక్ష్యం చేసినా ప్రభుత్వాధికారులు, నేతలు పట్టించుకోకపోవడం మరియు శుభ్రమైన నీరు, సైన్సు పరికరాలు, ఫర్నీచరు మొ సౌకర్యాల నందించడంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రారంభించిన అన్ని ప్రభుత్వాలు విఫలమయ్యాయి. మరోవైపు ఇంగ్లీషు మీడియం విద్యనందించే ప్రైవేటు పాఠశాలలు వ్యాపార ధోరణిలో అత్యధిక ఫీజులు వసూలు చేసి అన్ని సౌకర్యాలు, ట్యూషన్లతో పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి మంచి ఫలితాలు సాధించడంవల్ల ప్రజలు ఇంగ్లీషు మీడయంతోనే అభివృద్ధి అని తప్పుడు అభిప్రాయం ఏర్పరచుకున్నారు. కాని ఇది నిజం కాదు. ప్రభుత్వం కూడా తమ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికి తెలుగు మీడియం కన్న ఇంగ్లీషు మీడియం చదువులవల్లే అభివృద్ధి అని ప్రజలను తప్పుదారి పట్టించి, గ్రామీణ, బీద, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ అస్తవ్యస్త విద్యాకల్పనపై పోరాడకుండా వారిని అణచివేస్తున్నది. ఇది అత్యంత ప్రమాదకర ధోరణి. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ క్రింద చర్యలు చేపట్టాలి.

(1) ఏ విద్యార్థికైనా మాతృభాష ద్వారానే చదువు తొందరగా అబ్బుతుంది. కాబట్టి అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి వరకు తెలుగు మరియు ఇతరత్రా భాషల్లో విద్యాబోధన జరిగేటట్లు చట్టాన్ని సమీక్షించి అవసరమైతే సవరణ చేయాలి.

(2) ఉపాధ్యాయులు స్కూళ్లలో చదువులపై శ్రద్ధ తీసుకునే విధంగా విరివిగా తనఖీలు నిర్వహించాలి. బోధనను నిర్లక్ష్యం చేసిన ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలి.

(3) పెద్ద ఎత్తున అవసరమైన చోట కొత్త పాఠశాల భవనాలు, సైన్సు పరికరాలు మరియు ఆరోగ్యకరమైన, శుభ్రమైన తాగునీరు మొదలగు సౌకర్యాలు కల్పించాలి.



(4) విచ్చలవిడి, నాణ్యతలేని ఇంగ్లీషు మీడియం పాఠశాలల అనుమతులను రద్దుచేసి నాణ్యమైన ఇంగ్లీషు పాఠశాలలను మాత్రమే అనుమతించాలి. ఇంగ్లీషు మీడియం పాఠశాలలంటేనే నాణ్యమైనదని దురభిప్రాయాన్ని పారద్రోలాలి. ఇంగ్లీషు మీడియం పాఠశాలలను రాష్ట్రం మొత్తంపై 20% సీట్లను మించకుండా అదుపుచేయాలి. ప్రభుత్వం తెలుగు మీడియం పాఠశాలలను మాత్రమే నెలకొల్పాలి. ప్రైవేటు ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో బిసీ బీద విద్యార్థులకు, హరిజన, గిరిజన విద్యార్థులకు రిజర్వేషన్లు కల్పించి, వారి ఫీజులను ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాలలకు చెల్లించే ఏర్పాట్లు చేస్తే బీదవారికి ఇంగ్లీషు మీడియం చదువుకొనే అవకాశాన్ని అడ్డుకుంటున్నారనే అపవాదు నుండి ప్రభుత్వం బయటపడగలదు.

జాతి పురోభివృద్ధిలో మాతృభాష విద్యాబోధన ప్రాముఖ్యం వివరించబడినది. మరి మాతృభాషలో చదువడంవల్ల లాభాలేమిటనే ప్రశ్న ఉదయించవచ్చును. అందుకే తెలుగువల్ల మనకు కలిగే లాభాలు కూడా ఇక్కడ ఇవ్వబడినవి.

(1) ఏ మనుష్యులైనను తల్లిగర్భం నుండే మాతృభాషను విని పెరుగుతూ పోయినకొద్దీ ఆ భాషలోనే ఆలోచించడం మూలానే ఆ భాషలోనే మాట్లాడతాడు. అందువల్ల ఏ భాష వాతావరణంలో పెరిగి మాట్లాడతామో, అదే భాషలో చదివితే వ్రాయడం, చదవడం తొందరగా వస్తుంది. అంటే చదువువల్ల వచ్చే విజ్ఞానం కూడా తొందరగా వస్తుంది. అందువల్ల ధనవంతులైనా, బీదవారైనా వాళ్ల యొక్క జ్ఞాపక శక్తినిబట్టి చదువు తొందరగా వస్తుంది. కాబట్టి ఇంగ్లీషులో చదివి ట్యూషనుకు వృధాగా డబ్బు తగలేయాల్సిన అవసరం లేదు.

(2) మనం తెలుగులో చదవడంవల్ల మన చుట్టుపక్కల జరుగుతున్న విషయాలు బాగా అవగాహన కలిగి, మన గ్రామాలు,



పట్టణాలు ఎలా అభివృద్ధి చేసుకోవాలి అనే విషయాలు అవగాహన కలుగును. మనం మాతృభాషను ప్రేమించడంవల్ల మన చుట్టుప్రక్కల జరిగే అన్యాయాలకు, అభివద్ధి నిరోధక పనులకు అడ్డుకట్టవేయాలని ఒక పట్టుదల కలుగును. అదే ఇంగ్లీషు లేదా ఇతర భాషల్లో చదువుకునే వారికి స్వార్థచింతన, మాతృభాషలు చదివే వాళ్లకంటే తామేదో గొప్ప వారమైనట్టు తమ చుట్టు పక్కల వారి అభివృద్ధికి పాటుపడాలనే సంస్కారముండదు. అందుకనే అవినీతి అదుపులో మన రాష్ట్రం ఎంతో వెనుకబడి ఉన్నది.

(3) మాతృభాషలో విద్యాబోధనవల్ల ఇప్పటిలాగ కొందరు కాక, అందరూ సులభంగా చదువుకునే సౌకర్యం కలిగి ప్రజలు చైతన్యవంతులై ఆర్థికాభివృద్ధి చెంది అమెరికా, రష్యా, చైనా, జపానుల్లోలాగ మనమూ గొప్ప జీవనం గడపవచ్చును.

(4) మాతృభాషలో చదవడంవల్ల అన్ని విషయాలు (సబ్జెక్టులు) తొందరగా అర్థమవుతాయి. అందువల్ల నేటి బాలలే భావి పౌరులు కాబట్టి మాతృభాష చదువులవల్ల అన్ని రంగాలలో వీరికి తొందరగా అవగాహన కలుగును. ఉదాహరణకు, ఒక విద్యార్థి తెలుగు మీడియంలో పదవతరగతి, ఆ తదుపరి డిగ్రీవరకు కూడా తెలుగు మీడియం చదువుకున్నాడనుకోండి, అతడు పదవ తరగతి చదివేవరకల్లా ప్రపంచంపై అన్ని విషయాలపై అవగాహన ఏర్పడును. అతడు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చాడనుకుందాం. అతడు వ్యవసాయ శాస్త్రం (Agriculture) చదువుకోనప్పటికీ, తెలుగులో ఆ పుస్తకాలు లభించినప్పుడు తనంతతానే చదువుకుని తన వ్యవసాయానికి కావలసిన భూసార పరీక్షలు, ఎరువులు మొదలగు అన్ని విషయాలు తనే స్వయంగా తెలుసుకొని వ్యవసాయాభివృద్ధి, అధిక పంటల దిగుబడికి తోడ్పడగలడు. అదే ఇంగ్లీషు మీడియంలో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=869**

* * *